


## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది

# విజయరత్న హై స్కూల్

## మార్కులైనా... గ్రేడులైనా... విజయరత్నకు సాటిలేరు మరెవ్వరు

- పదో తరగతి ఫలితాల్లో 592, 592, 591 ఇంకా మరెన్నో మార్కులతో విజయకేతనం ఎగురవేసిన "విజయరత్న"
- 100 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థుల ప్రభంజనం



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** క్రమశిక్షణతో కూడిన పట్టుదల, నిరంతర కృషితోనే అసాధ్యమైన విజయాలను సాధించవచ్చని మా విద్యార్థులు మరోమారు నిరూపించారని పాఠశాల డైరెక్టర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి – 2026 ఫలితాలలో 600 మార్కులకు గాను జె. అక్షర సాయి విద్యార్థికి 592 మార్కులు, బి. సిరి 592 మార్కులు, వైష్ణవి 591 మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటారు. అదేవిధంగా పరీక్షలకు హాజరైన వారిలో 157 మంది విద్యార్థులు 540 కంటే ఎక్కువ మార్కులు సాధించి సత్తా చాటారు. అలాగే 253 మంది విద్యార్థులు 500 పైచిలుకు మార్కులు సాధించడం విశేషమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా పరీక్షా విధానంలో ఎన్ని మార్పులు వచ్చినా, మూల్యాంకన పద్ధతులు మారినా విద్యార్థులు ఏమాత్రం ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాణించడం అభినందనీయమన్నారు. పాఠశాల రూపొందించిన ప్రత్యేక విద్యా ప్రణాళిక, ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన బోధన విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో అగ్రభాగాన నిలిపాయని వారు వెల్లడించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ అద్భుత విజయం విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం చేసిన సమిష్టి కృషి ఫలితమని వారు కొనియాడారు. "కృషితో నాస్తి దుర్భిక్షం' అన్న అరోక్తికి మరోమారు నిదర్శనం నిలబడ్డారు మన విజయరత్న విద్యార్థులు రాసే కలాలు మారినా... పరీక్ష సమయ నియమావళి పద్ధతులు మారినా... మూల్యాంకనం చేసే చేతులు మారినా....... విద్యార్థులు వారి మూలాలను మర్చిపోలేదు. వారిలో పట్టుదల విస్మరించలేదన్నారు. నిర్భయం, నిశ్చలత, నిరంతర అభ్యాసన విద్యార్థుల్లో మరింత ఆత్మ గౌరవాన్ని రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చింది. 2026 పదో తరగతి ఫలితాల్లో విజయరత్న విద్యార్థులు తమ పాఠశాల కీర్తిని శిఖరాగ్రాన నిలిపారు. కేవలం మార్కులే ధ్యేయంగా కాకుండా, విద్యార్థుల్లోని సత్ప్రవర్తన, స్వీయ నియంత్రణ, అభ్యాసన సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించింది. ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపే ప్రేరణాత్మక తరగతులు వారిని విజేతలుగా తీర్చిదిద్దాయి. వివిధ కేటగిరీల వారీగా విద్యార్థుల స్థాయిని గుర్తించి, వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్ల ఈ ఘనత సాధ్యమైంది. ఈ ఏడాది వెలువడిన ఫలితాల్లో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి తన రికార్డును పదిలపరుచుకుంది. ఇంతటి భారీ సంఖ్యలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు అద్దం పడుతోంది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో సత్కరించి, వారి ప్రతిభను ప్రశంసించారు. తమ పిల్లల విజయం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేయగా, యాజమాన్యం వారి సహకారాన్ని కొనియాడింది. విద్యా ప్రణాళికను పక్కాగా అమలు చేసిన అధ్యాపక బృందాన్ని, పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె. విజయసేనారెడ్డి, ఎమ్.నరేంద్రనాధ్, ఎమ్. నర్సింహ్మారావు, కె. శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఉచిత యోగ శిక్షణ తరగతులకు విశేష స్పందన



**సూర్యాపేట, రాజముద్ర న్యూస్:** వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీ వాసవి సేవా సమితి సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణా కేంద్రానికి విశేష స్పందన లభిస్తోంది. ఈనెల 26న ప్రారంభమైన ఉచిత యోగా శిక్షణ తరగతులు మే నెల 10తో ముగియనున్నాయి. గురువారంతో 5వ రోజు శిక్షణ తరగతులకు సుమారు 100 మంది విద్యార్థులు హాజరై ఉచిత యోగ శిక్షణలో ఆరోగ్యపరమైన మెళుకువలు నేర్చుకుంటున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉచిత శిక్షణా తరగతులకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు యోగా గురువు చాడా పాపిరెడ్డి తో పాటు సహాయకులుగా ట్రైనర్స్ సుదర్శన్ రెడ్డి,మమత, దివ్య,నాగరాజు, అజయ్ లు విద్యార్థులకు వివిధ యోగాసనాలు నేర్పుతున్నారు. ముఖ్యంగా విద్యార్థుల కు జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఈ శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా యోగా గురువు చాడపాపిరెడ్డి మాట్లాడుతూ అన్ని వయసుల వారికి ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతగానో ఉ ప యోగ ప డుతుంద న్నారు. ఇ ట్టి వకాశాన్ని సూర్యాపేటలో గల విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర్శెట్టి నాగరాజు,కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్య, వైద్యం కొరకు ప్రాముఖ్యతనిస్తూ సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యలో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు శ్రీ వాసవి సేవా సమితి ద్వార సహకారం అందిస్తామని తెలిపారు.

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చావా కిరణ్ కుమార్ నియామకం



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామానికి చెందిన చావా కిరణ్ కుమార్ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో చావా కిరణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాటం చేయాలని, మండలంలోని ప్రతి కార్యకర్త రైతుల పక్షాన నిలవాలని పిలుపునిచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, సీనియర్ నాయకులు భవనాశ దుర్గారావు, మండల ప్రధాన కార్యదర్శులు మల్లబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కిసాన్ మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, నాయకులు సూర్యపల్లి జ్ఞానరత్నం, గల్లా చక్రపాణి, కొండా హర్షవర్ధన్, కట్ట అప్పారావు, కందరబోయిన గోపి, తుపాకుల సతీష్, తంగిళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

